క్లుప్తంగా

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అశ్వారావుపేటరూరల్: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి.రాజేశ్ కుమార్ సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా స్థానిక జెడ్పీఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై డిజిటల్ బోర్డు ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఓటీపీ చెబిత నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. రకరకాల వెబ్‌సైట్‌ల పేరుతో వచ్చే లింక్‌లను ఓపెన్ చేయడం, ఇతరులకు షేర్ చేస్తే మోసపోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సీహెచ్.నరసింహారావు, హెడ్ కానిస్టేబుల్ పిట్టా ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్త వ్యవసాయ రుణాలు ఇవ్వాలి

చండ్రుగొండ: ఎన్నికల సందర్భంగా వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పాత రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. రుణమాఫీ హామీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో ఐదేళ్లుగా రైతులు కొత్తరుణాలు తీసుకోలేని పరిస్థితి నెలకొందని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అవులూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, రాయి రాజా, దాసరి సీతారాములు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

మణుగూరురూరల్: మండల పరిధిలోని క్షయ వ్యాధి బాధితులకు బలవర్ధకమైన ఆహారం అందించడం కోసం హెటిరో సంస్థ అధినేత, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి సరఫరా చేసిన న్యూట్రిషన్ కిట్లను సోమవారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ పంపిణీ చేశారు. క్షయవ్యాధి బాధితులు రోజూ వారి మందులను వాడుతూ.. పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే వ్యాధి త్వరగా నయమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టీఎస్ ప్రేమ్, ఎన్‌టీఈపీ సిబ్బంది, పీహెచ్‌సీ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

దుమ్ముగూడెం: మండలంలోని అడవిరామవరంలో ప్రజాపంథా వ్యవస్థాపకుడు డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సభను ఈ నెల 26 తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల బాధ్యులు తెలిపారు. సభకు సంబంధించి సోమవారం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న, భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యుడు, రైతు సంఘం జిల్లా నాయకుడు సున్నం వీరభద్రం మాట్లాడుతూ.. సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో మర్మం మారయ్య, సోయం శంకరు, నోపా వెంకటేష్, మడివి కామరాజు, సున్నం పరమేష్, నోపా జోగయ్య పాల్గొన్నారు.

కరపత్రాలు..

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని జగదీష్ నగర్ కాలనీలో జూన్ 27న జరిగే ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు కరపత్రాలను ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అలవాల రాజాపెరియార్, సాయి, రాజు, సారయ్య, జంపన్న, లత, సమ్మక్క, రమాదేవి పాల్గొన్నారు.

ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలి

ములకలపల్లి: అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాచి ఇళ్లు నిర్మించాలని సీపీఐ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పాడియం వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. సమావేశంలో గౌరి నాగేశ్వరరావు, ఊకంటి రవికుమార్, గొగ్గెల ఆదినారాయణ, మాలోతు రావూజా, నిమ్మల మధు, బైరు ప్రసాద్, కుంజా రామ్మూర్తి పాల్గొన్నారు.

వంటపాత్రలు వితరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణానికి చెందిన ముర్ల ఉమాదేవి, హిమజ ఏపీలోని ఎటపాక మండలం గట్టుగూడెం గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలకు సోమవారం వంటపాత్రలను వితరణగా అందజేశారు. పట్టణానికి చెందిన భద్రాద్రి కళాభారతి సభ్యుడు, రంగస్థల కళాకారుడు, భద్రాచలం ఆర్టీసీ డిపో ఏడీసీగా పనిచేసిని స్వర్గీయ పులి వెంకట సత్య రాజారావు జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు పాఠశాల ఉపాధ్యాయులకు వంటపాత్రలను అంజేశారు.

ఆర్థిక సాయం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ తాటి నాగుల గుంపు గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సోమవారం నగదు వితరణ అందించారు. గ్రామానికి చెందిన కుంజా మంగమ్మ పూరిల్లు ఇటీవలే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోగా, పంచాయతీ సర్పంచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో రూ.10వేలు, దుస్తువులను అందించారు.

తెలంగాణకు మణిహారం హరితహారం

తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో ఇతర శాఖల సహకారంతో తెలంగాణ హరితోత్సవాన్ని అన్ని ప్రాంతాల్లో నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరిత హారం కార్యక్రమం రాష్ట్రానికి మణిహారంగా శోభిల్లుతోందని అభిప్రాయపడ్డారు. భావితరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత హరిత తెలంగాణను సృష్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఫారెస్ట్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఫొటో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


బూర్గంపాడు: సందెళ్లపాడు నర్సరీలో ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు


భద్రాచలంటౌన్: మొక్కలు నాటుతున్న ఆర్డీఓ రత్న కల్యాణి


దమ్మపేట: ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో..


మణుగూరురూరల్: జీఎం రాంచందర్ ఆధ్వర్యంలో..


అశ్వాపురం: మల్లెలమడుగులో..


భద్రాచలం: గోశాలలో ఏఈఓ తదితరులు..


అన్నపురెడ్డిపల్లి: ఆలయ ప్రాంగణంలో..


చర్ల: ఫారెస్ట్ రేంజ్ కార్యాలయ ఆవరణలో..


గుండాల: ఎంపీపీ ముక్తి సత్యం ఆధ్వర్యంలో..


అశ్వారావుపేటరూరల్: మల్లాయిగూడెంలో..


దుమ్ముగూడెం: అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో..


భద్రాచలంఅర్బన్: మొక్కలు నాటుతున్న ప్రత్యేకాధికారి, గ్రీన్ భద్రాద్రి సభ్యులు

నాటు తుపాకులను అప్పగించాలి

గుండాల: నాటు తుపాకులు ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు అప్పగించాలని, ఈ మేరకు స్థానిక ప్రజాప్రనిధులు బాధ్యత తీసుకుని సమాచారం అందించాలని ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి అన్నారు. ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ప్రజాప్రతినిధులు, కార్యదర్శులకు నాటుతుపాకులు, అటవీ జంతువుల వేటపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో అటవీ జంతువులను వేటాడడానికి నాటు తుపాకులు, బాణాలు ఉపయోగిస్తున్నారని, వాటి వల్ల ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం ఉందని అన్నారు. నాటుతుపాకులతో ఇటీవల వేర్వేరు మండలాల్లో ప్రమాద ఘటనలు జరిగాయని అన్నారు. లైసెన్సులు లేకుండా తుపాకులు వాడినా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో దప్పు చాటింపు వేయించాలని సూచించారు. ఎవరివద్దనైనా ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమావేశంలో సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ రమణమూర్తి

కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు వన్నం కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కుంజా నరసింహారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రతీ జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు వసతి భవనాలకు స్థలాలు, నిధులు కేటాయించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని మున్నూరుకాపులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల కార్యదర్శి గాండ్ల సురేష్, నాయకులు వలసాల వెంకటరామారావు, ఊట్కూరు సత్యనారాయణ, మీసాల దుర్గారావు, పోట్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: మండల మున్నూరు కాపు సంఘం తరపున తహసీల్దార్‌కు స్వామికు సోమవారం వినతిపత్రం అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు చిన్నసెట్టి సత్యనారాయణ మాట్లాడారు. చవ్వా వెంకట్, ఆకుల పిచ్చయ్య, చినబాబు, చినసెట్టి చిట్టిబాబు, కొరుకొండ భాస్కర్, పగడాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మున్నూరు కాపు కుల ధృవీకరణ పత్రాలకు ఏపీ తరహాలో జీవో జారీ చేయాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు పూదోట సూరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ మణిధర్‌కు వినతిపత్రం అందజేశారు. మున్నూరు కాపు మండల నాయకులు కొమ్ము బాలకృష్ణ, తంతరపల్లి వెంకటేశ్వరావు, పత్తివాడ జగదీష్, కొమ్ము జితేందర్, కొమ్ము సురేందర్, ఆకుల వీరమోహన్, తంతరపల్లి సాగర్, యాసాల ముత్యాలరావు, చిర్తాని సత్యనారాయణ, కెల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మున్నూరుకాపు సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఊసా అనిల్‌కుమార్, ఆసా శ్రీనివాస రావు, ఆవుల రవి, పర్వత నరేష్ తదితరులు పాల్గొన్నారు.


దుమ్ముగూడెం: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

అశ్వారావుపేటరూరల్: మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ లూథర్ విల్సన్‌కు వినతిపత్రం అందించారు. సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్య ప్రకాశ్‌రావు మాట్లాడారు. తాడేపల్లి రవి, పాశం రామారావు, బండారు శ్రీనివాస్, చిన్నంశెట్టి సత్యనారాయణ, మద్దాల నాగేశ్వరరావు, కట్టా శ్రీనివాసరావు, రాంబాబు, కే రామకృష్ణ, అయప్ప పాల్గొన్నారు.

చండ్రుగొండ: మున్నూరుకాపుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయ ఇన్‌చార్జ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లంకా నర్సింహారావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, రామారావు పాల్గొన్నారు.

చర్ల: చర్లలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అంబేడ్కర్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లిన మున్నూరు కాపు సంఘం నాయకులు.. తహసీల్ ఎదుట నినాదాలు చేశారు. తహసీల్దార్ భరణి బాబుకు వినతిపత్రం అందించారు. సంఘం మండల అధ్యక్షుడు విస్సా నాగభూషణం, ప్రధాన కార్యదర్శి గుండేపూడి భాస్కర్‌రావు, నాయకులు జవ్వాది రవికుమార్, ఎడ్ల సత్తిబాబు, ఆవుల శివప్రసాద్, బండి వేణు, గాలి గోపాలకష్ణ, ఆవుల శ్రీనివాస రావు, జవ్వాది మురళీకృష్ణ, అలవాల బాలు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

భద్రాచలం: బీసీ కులాల్లోని చేతివృత్తులు, కులవృత్తిదారులకు ప్రభుత్వం అందించనున్న లక్ష రుణాల దరఖాస్తు తేదీని పొడిగించాలని టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ల నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల అందరూ సకాలంలో దరఖాస్తు చేసుకోలేకపోయారని, సర్వర్‌లు మొరాయించడంతో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పొందలేకపోయారని తెలిపారు. అదేవిధంగా క్యాంప్ కార్యాలయంలో జరిగిన మరో కార్యక్రమంలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, బత్తుల తిరుపతయ్య, సరెళ్ల వెంకటేష్, చింతిరేల సుధీర్, ఎడారి ప్రదీప్, రాజు, రాసమల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలి

చండ్రుగొండ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్ కోరారు. చండ్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన ఏడాదికి చెందిన యూనిఫాం దుస్తులే ఇంకా విద్యార్థులకు అందలేదని వాపోయారు. మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

అదుపుతప్పిన ద్విచక్రవాహనం

అశ్వారావుపేటరూరల్: ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడిపోయిన ఘటనలో సోమవారం ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని గోపన్నగూడేనికి చెందిన జల్లి కన్నారావు, నరేష్, పదేళ్ల బాలిక జల్లి శ్రీవల్లి కలిసి అశ్వారావుపేట నుంచి తమ స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో స్థానిక మద్దిరావమ్మ గుడి సెంటర్‌లోని స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా, చిట్టితల్లి అంబులెన్స్‌లో ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తి అదృశ్యం

భద్రాచలంఅర్బన్: అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం దూగుట్ట గ్రామానికి చెందిన వెంకన్న బాబు ఈ నెల 17న భద్రాచలం వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వచ్చాడు. రెండు రోజులు గడిచినా ఇంటికి రాకపోవడం కుటుంబ సభ్యులు సోమవారం భద్రాచలం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేశారు.

భద్రాచలంలో బాలిక..

పట్టణంలోని రాజవీధికి చెందిన ఓ మైనర్ బాలిక 18వ తేదీ కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోని నుంచి బయటకు వెళ్లింది. ఇంకా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులను, స్నేహితులను ఆరా తీశారు. అయినప్పటికీ సదరు బాలిక ఆచూకీ తెలియకపోవడంతో సదరు బాలిక కుటుంబ సభ్యులు భగవాన్ దాస్ కాలనీకి చెందిన బత్తిని ప్రవీణ్ అనే యువకుడిపై అనుమానం వ్యక్తం చేశారు. ఆ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేయగా.. ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేశారు.

తాగునీటి సమస్యపై వినతి

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి నిర్వాసిత కొత్త కొండాపురం గ్రామస్తులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇఫ్టూ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాసర్‌పాషా మాట్లాడుతూ.. గ్రామంలో నివసిస్తున్న 70 కుటుంబాల వారు సరైన తాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని వెంటనే పరిష్కరించాలని, అప్పటివరకు తాత్కాలికంగా వాటర్ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామానికి హిందూ శ్మశాన శాటికకు స్థలం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తాటిబోయిన నాగస్వరూప, కాటిబోయిన నరసింహారావు, పిచ్చమ్మ, నరసమ్మ, కుమారి పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఇఫ్టూ నాయకులు

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె


అశ్వారావుపేటరూరల్: సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

అశ్వారావుపేటరూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు తక్షణమే పెండింగ్ బిల్లులు, వేతనాలు, కోడిగుడ్లు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఒక రోజు సమ్మె నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడారు. సమ్మెలో వంట కార్మికులు వెంకమ్మ, నాగదుర్గ, చిలకమ్మ, ఈశ్వరమ్మ, యామిని, గోపమ్మ, కనకమ్మ పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కోర్స చిలకమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాతూ.. 2022, మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో రూ.2వేలు పెంచుతున్నట్లు ప్రకటించారని, కానీ నేటికీ పెంచిన వేతనాలు ఇవ్వలేదని అన్నారు. గత నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.చిన్నక్క, ఎస్.సీతమ్మ, జి.చెల్లమ్మ, ఆర్.సుభద్ర, పి.ముత్యాల అక్క, ఎం.జ్యోతి, కె.రాణి, ఆర్.అరుణ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే రుణమాఫీ చేయాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

దమ్మపేట: రైతులకు ప్రకటించిన లక్ష రూపాయల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని సీపీఎం అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసీల్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టలేదని అన్నారు. దీంతో రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేద వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మోరంపూడి కేశవరావు, శ్రీనివాసరావు, చెన్నబోయిన బ్రహ్మయ్య, పుల్లారావు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

భద్రాచలంఅర్బన్: మధ్యాహ్న భోజన పథకం యూనియన్ సీఐటీయూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలపై మండల విద్యాధికారి ఎంఈఓకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీలో 2000 రూపాయలు వేతనం పెంచుతూ ప్రకటించిన దానిని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ పట్టణ కార్యదర్శి పిలక శివమ్మ, సభ్యులు రమ, పద్మ, నాగమణి, పాపమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

అన్నపురెడ్డిపల్లి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకుడు బాణావత్ భీముడు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను జరిపించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కత్తిరించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఇనపనూరి రాంబాబు, యాదాల వెంకన్న , చల్లా పుల్లయ్య, కల్లోజి నరసింహారావు, చల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురిజాల గురిజాల గోపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. నాయకులు ఎం డి.నూరుద్దీన్, పి.మాధవరెడ్డి, కె.రవి, ఎస్.సతీష్‌రాజా, పి.పాపారావు, కిషన్‌నాయక్, ముత్తయ్య, కె.కృష్ణవేణి, ఎం.శ్రీను, జయ, రాజమ్మ, రసజ్ఞ, నరసింహారావు, కిరణ్ మోహన్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు, జ్యేష్ఠ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచారు. పేద మహిళలకు సత్యనారాయణ చేతుల మీదుగా ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే పాషా, ఎంపీటీసీ సభ్యురాలు వేముల భారతి, సర్పంచ్ దాసరి నాగేంద్రరావు, సుంకవల్లి వీరభద్రరావు, బత్తిన పార్థసారధి, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



భద్రాచలం: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ములకలపల్లి: మండలపరిధిలోని పూసుగూడెంలో వేడుకలు నిర్వహించగా.. జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి పాల్గొని కేక్ కట్ చేశారు. బూరుగుపల్లి పద్మశ్రీ, సున్నం రాజేశ్వరరావు, భూక్యా అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.